StudentBounty.com

# మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గం।లు | మార్కులు:

**గమనిక:** ప్రశ్న పత్రం ప్రకారం సమాధానాలను వరుసక్రమంలో రాయాలి.

**I. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభాగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి.** 1 × 6 = 6

1. జను లెల్లం గడు ............... వీక్షించుచున్
2. విద్యనిగూఢ ................... మర్త్యుడే

**II. క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి.** 1 × 6 = 6

1. ప్రహ్లాదుని విద్యాభ్యాస వృత్తాంతాన్ని వివరించండి.
2. 'సంక్రాంతి' గూర్చిన వర్ణనను వివరించండి.

**III. క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి.** 1 × 6 = 6

1. హిరణ్యకుడు చిత్రగ్రీవుని విడిపించిన వృత్తాంతాన్ని వివరించండి.
2. ఆరు జననిరుక్తులను ఉదాహరణలతో వివరించండి.

**IV. క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి.** 2 × 4 = 8

1. జెడ్డాలో నాగమణి పడిన కష్టాలు వివరించండి.
2. 'నిజమైన మనుషులు' కథలో 'మీరాసాహెబు' వ్యక్తిత్వాన్ని వివరించండి.
3. దుర్గ మరణం తర్వాత ఆమె కోరిక తీరిన విధానం వివరించండి.
4. పల్లెబడి కథలో ఉపాధ్యాయుని పాత్రను చిత్రించండి.

**V. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** 2 × 3 = 6

1. పొలుసుల్లగ దాల్చు మూడు విధములు పేర్మిన్.
2. చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ
3. మిత్రుడీలక్షణంబుల మెలగుచుండు.
4. రేపు పూసే చిగురుకు, సరికొత్త ఊపిరివి.

**VI. క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి (పద్యభాగం).** 2 × 3 = 6

1. కర్ణుని అవమానాన్ని దుర్యోధనుడు ఎట్లా తొలగించాడు?
2. తోకచుక్కను గురజాడ భావించిన విధం తెలపండి.
3. నిజాయితీ, నాయకత్వలక్షణాలను కవి ఏ విధంగా వ్యక్తీకరించాడు?
4. వివేక భ్రష్టుల గతి ఏ విధంగా ఉంటుంది?

**VII. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి** 2 × 3 = 6

**(గద్యభాగం)**

1. గృహలక్ష్మి పత్రిక గురించి రాయండి.
2. 'దారికి అడ్డంగా పడుకున్న పులి' పాఠం అనుసరించి రాత్రిప్రయాణాలకు తీసుకొనే జాగ్రత్తలేమిటి?
3. 'పండితారాధ్య చరిత్ర' ను గూర్చి తెలపండి.
4. మాతృభాషాభిమానాన్ని ఎలా చాటుకోవాలో పేర్కొనండి.

StudentBounty.com

**VIII.** **క్రింది వానిలో రెండింటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. (పాఠ్యాంశ కవులు/ రచయితలు)** 2 × 3

1. నన్నయ కవితాగుణాలను, రచనలను పేర్కొనండి.
2. గడియారం వారి సాహిత్య సేవను తెలపండి.
3. గురజాడ అప్పారావు రచనలను తెలపండి.
4. కనుపర్తి వరలక్ష్మమ్మ రచనలను పేర్కొనండి.

**IX.** **క్రింది వానిలో ఒకదానికి జబాబు రాయండి** 1 × 5 = 5

1. మీ ఇంటర్మీడియట్ చదువును గురించి తల్లిదండ్రులకు లేఖ రాయండి.
2. విద్యుత్ కోత సమస్యను గూర్చి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

**X.** **క్రింది పదాలలో నాల్గింటికి విడదీసి, సంధిపేరు సూత్రం రాయండి.** 4 × 3 = 12

(1) ప్రభాతాశ్చర్యాలు (2) వివిధోపాయములు
(3) తిమిరౌఘము (4) శాల్యోదనము
(5) మాయంజెందు (6) మొలకెత్తు
(7) ఎట్లైన (8) ప్రస్తుతిసేయు

**XI.** **క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి.** 4 × 2 = 8

(1) అచ్యుతుడు (2) మనోజ్ఞము
(3) అనుక్షణం (4) రోగబీజములు
(5) మూడుగతులు (6) కొత్తఊపిరి
(7) ఘటసంభవుడు (8) అన్నవస్త్రములు

**XII.** **క్రింది అంశాలలో ఒక దాని గూర్చి సాధారణ వ్యాసం రాయండి.** 1 × 5 = 5

(1) దేశభక్తి (2) నైతిక విలువలు
(3) లలితకళలు

**XIII.** **క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి.** 5 × 1 =5

(1) Ms. Revathi is a member of Legislative Assembly.
(2) I met my grandmother yesterday.
(3) Take care of your health.
(4) My brother bought ten books in telugu at the book fair.
(5) Some students came late to the class.

**XIV.** **క్రింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5 × 1 = 5

గోండులు అతి ప్రాచీన ద్రావిడ తెగకు చెందినవారు. వీరి సంస్కృతి, నాగరికత విశిష్టమైనవి. గోండులు పరిపాలించిన ప్రాంతమును 'గోండ్వానా' అంటారు. ఇది ముప్పయి ఆరు కోటలతో కూడిన ప్రాంతం. మహారాణి దుర్గావతి ఈ తెగకు చెందిన వీర నారీమణి. గోండురాజులు నృత్య, సంగీత ప్రియులు, గోండ్వానా తెలుగు ప్రాంతానికి తెలుగు ప్రాంతానికి ఆనుకొని ఉన్న ప్రాంతము. చాందా, సిరువంచ, బస్తరు మొదలైన సంస్థానముల ప్రభువులు గోండ్వానా, రాజవంశీయులే. వీరి ఆస్థానములలో ప్రదర్శించే 'కేళిక' నృత్యము 'గోండ్లి' అని చెప్పవచ్చు. 'గోండ్లి' నర్తనమును జాయపసేనాని తన 'నృత్తరత్నావళి' లో పేర్కొన్నారు.

ప్రశ్నలు

1. గోండులు ఏ ప్రాచీన తెగకు చెందినవారు?
2. గోండులు పరిపాలించిన ప్రాంతాన్ని ఏమంటారు?
3. గోండులు తెగకు చెంది వీరనారి ఎవరు?

4. గోండ్వానా రాజవంశీయులు ఏ ప్రాంతాలు పరిపాలించారు?

5. 'నృత్య రత్నావళి' గ్రంథాన్ని రాసినవారెవరు?

**XV. క్రింది వాటిలో ఐదింటికి ఏక పద/ వాక్య సమాధానం రాయండు. (పద్యభాగం నుండు)** 5 × 1 = 5

1. చదవని వాడు ఏమవుతాడు?
2. ఆపదలు కలిగినపుడు ఏ గుణాన్ని కలిగి ఉండాలి?
3. గురజాడకు శాశ్వత కీర్తిని తెచ్చిన నాటకం ఏది?
4. బండను చెక్కితే ఏమవుతుంది?
5. జాషువా 'స్వీయ చరిత్ర' పేరేమిటి?
6. నన్నయ సమకాలీన కవులు ఎవరు?
7. వజ్రాయుధాం దేనితో తయారైంది.
8. ఏనుగులక్ష్మణకవి సుభాషిత రత్నావళిని ఎవరికి అంకితమిచ్చాడు?

**XVI. క్రింది వాటిలో ఐదింటికి ఏక పద/ వాక్య సమాధానం రాయండు. (గద్యభాగం నుండు)** 5 × 1 = 5

1. పులి బాటసారికి దేనిని ఆశ చూపింది?
2. ప్రాచీన గ్రంథాలలో పేర్కొన్న కళలెన్ని?
3. తంజావూరులోని గ్రంథాలయం పేరేమిటి?
4. 'శతపత్రం' ఏ ప్రక్రియకు చెందిన గ్రంథం?
5. దుర్గాబాయికి శిక్షణ నిచ్చిన కాంగ్రెసు నాయకుడెవరు?
6. 'పంపరపనస' పదం ఏ మండలంలో వాడుకలో ఉంది?
7. తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందినది?
8. పాల్కురికి సోమన మొదటి కృతి ఏది?

* * *

StudentBounty.com